01ATP16F_01ATP16F.qxd 16-07-2025 PM 11:23 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 17 జూలై 2025 పేజీలు : 04

# వైసీపీ నుంచి నవీన్, కొండూరు వేణు సస్పెన్షన్

## - ఇద్దరు కౌన్సిలర్లపై కూడా



నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డి

**హిందూపురం జులై 16 ప్రభాతవార్త**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఆ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు నవీన్ తో పాటు పార్టీ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి పై పార్టీ అధిష్టానం సస్పెన్షన్ వేటు వేస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంఘటన అటు వైసిపి ఇటు రాజకీయ వర్గాలను ఒక కుదుపు కుదిపింది. నియోజకవర్గంలో పార్టీ వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడుతున్నారని క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు ఆ ఉత్తర్వుల్లో అధిష్టానం పేర్కొంది. అదేవిధంగా మంగళవారం రాత్రి పార్టీ అధిష్టానం ఇద్దరు మున్సిపల్ కౌన్సిలర్లను పార్టీ నుంచి సస్పెండ్ చస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 17వ వార్డు కౌన్సిలర్ మోజెస్ తో పాటు ఆమె సోదరుడు హబీబ్, 31 వ వార్డు కౌన్సిలర్ చిన్నమ్మ, అదేవిధంగా ఆమె భర్త పార్టీ బి బ్లాక్ కన్వీనర్ సిఎన్పి నాగరాజును పై వేటు పడింది. వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న దీపికా వేణురెడ్డి కి వ్యతిరేకంగా పనిచేస్తున్నారన్న ఆరోపణలపై ఈ చర్య తీసుకుంది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి ముఖ్య వర్గీయుడుగా ఉన్న వేణురెడ్డి తాజాగా పార్టీలో తనకు తిరుగులేదని మరోసారి నిరూపించుకున్నారు. దీపికా వేణు రెడ్డి పై కొందరు నాయకులు కొంతకాలంగా అంతర్గతంగా వ్యూహం పన్నుతూ అసంతృప్తులను కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నట్టు అధిష్టానానికి ఫిర్యాదులు అందాయి. ఇటీవల వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి రోజు మూడు గ్రూపులుగా ఏర్పడి వేడుకలు నిర్వహించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆగ్రోస్ మాజీ చైర్మన్ నవీన్ ఒకవైపు, మరోవైపు మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి వేడుకలను వేరుగా నిర్వహించారు. అదే రోజు దీపిక వేణురెడ్డి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న పార్లమెంట్ పార్టీ పరిశీలకులు రమేష్ రెడ్డి కూడా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జయంతి వేడుకలు సాకుగా చూపి కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. పార్టీ నియామవళిని ఉల్లంఘిస్తూ క్రమశిక్షణ ఉల్లంఘించే వారిపై పార్టీ చర్యలు తీసుకుంటుందని ఆరోజే ఆయనవార్నింగ్ఇచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే అత్యధికంగా వైసిపి కార్యక్రమాలను, ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలను చేస్తూ ముందు వరుసలో ఉన్న హిందూపురం నియోజకవర్గ పార్టీ లో కార్యకర్తల్లో ఆయోమయం సృష్టించేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని బుధవారం తాడేపల్లి లో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని కలిసి దీపికా వేణు రెడ్డి ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలోనే ఈ సస్పెన్షన్ వేటు పడింది.

## కేంద్ర ఆర్థిక మంత్రితో ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి సమావేశం

### - ఢిల్లీలో రాష్ట్ర సమస్యలు, ఆర్థిక సాయంపై చర్చ


కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రాంమోహన్‌నాయుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌తో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమావేశమయ్యారు. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను వారు కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలోనే రాష్ట్రానికి ఆర్థిక సాయంపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో వారి వెంట కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్‌నాయుడు ఉన్నారు.




## పరిశ్రమలు ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పిస్తాం

-జిల్లా ఇన్‌చార్జ్, రెవిన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్

వివరాలు 4 లో...

## టెక్నాలజీ సాయంతో వ్యవసాయం సులభతరం

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

వివరాలు 4 లో...










# మడకశిర మున్సిపాలిటీ టీడీపీ కైవసం

**మున్సిపల్ చైర్మన్ గా నరసింహరాజు, వైస్ చైర్మన్ ప్రభావతులకు,అభినందించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



నూతన చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, వైస్ చైర్మన్ ప్రభావతి, ,సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

**మడకశిర టౌన్ జులై 16 ప్రభావతవార్త,**

మడకశిర నగరపాలక పంచాయతీ మున్సిపాలిటీని తెలుగుదేశంపార్టీ కైవసం చేసుకుంది. గతంలో వైసీపీకి అనుకూలంగా ఉన్న మడకశిర మున్సిపాలిటీ కూటమి పాలనలో ప్రభుత్వానికి అనుకూలంగా మారింది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులైన వైసీపీ కౌన్సిలర్లు ఏడు మంది టీడీపీలో చేరారు. మడకశిర మున్సిపాలిటీలో టీడీపీ ఆధిపత్యం పెరగడంతో నేడు చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక ప్రక్రియను ఎన్నికల రిటర్నింగు అధికారి నిర్వహించారు. బలప్రదర్శనలో టీడీపీకి అత్యధిక మెజార్టీ ఉండడంతో మున్సిపల్ చైర్మన్ గా నరసింహరాజు, వైస్ చైర్మన్ గా ప్రభావతిలను కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. చైర్మన్, వైస్ చైర్మన్లకు నియామక పత్రాలను ఎన్నికల అధికారి ఆర్డిఓ ఆనంద్ బాబు అందించారు. నూతనంగా ఎన్నికైన మడకశిర మున్సిపాలిటీ చైర్మన్, నరసింహ రాజు, వైస్ చైర్మన్ ప్రభావతిలను ఎమ్ ఎల్ ఎ,ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికల అధికారి చేతులు మీదుగా చైర్మన్, వైస్ చైర్మన్లకు ఎమ్మెల్యే నియామక పత్రాలను అందించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్లను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, కౌన్సిలర్లు, సుభద్రా నాగేంద్ర, సుజాత రమేష్, సావిత్రమ్మ, శ్రీనివాసులు, ఉమాశంకర్, ప్రియాంక, ఓబులమ్మ, పట్టణ కన్వీనర్,మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు,

# పల్లెబాట పట్టిన అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్

**- శెట్టూరు మండలం అనుంపల్లిలో పోలీసుల పల్లె నిద్ర.. - ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు సరికొత్త ప్రయత్నం**




**అనంతపురం, జూలై 16, (ప్రభాత వార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక గ్రామాలలో ఆయా పోలీసుల పల్లెనిద్రలు.గ్రామీణ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించాలని మరియు ప్రజల మధ్యకి పోలీస్ వెళ్లాలనే సంకల్పంతో జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ "పల్లెనిద్ర" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శెట్టూరు మండలం అనుంపల్లిలో బుధవారం రాత్రి నిర్వహించిన పోలీసుల పల్లె నిద్ర కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు పాల్గొన్నారు. ఆ గ్రామ ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై గ్రామంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి వాటి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలి ... గ్రామంలో సోదర భావంతో మెలుగుతూ ప్రశాంతంగా ఎలా జీవించాలి, తదితర విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామస్తులకు జిల్లా ఎస్పీ గారు చేసిన సూచనలు, అవగాహనలు.ప్రస్తుత పరిస్థితులలో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి వాటి బారిన పడకుండా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా వ్యవహరించాలి అనే విషయాలను గురించి ప్రజలకు వివరించారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు వివరించారు. అలాగే మహిళలు, చిన్నారులకు అండగా పోలీసు శాఖ ఉంటుంది. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా శక్తి యాప్ రూపొందించి అమలు చేస్తున్నామని... అందరు మిగతా 4 లో...

# శాఖాగ్రంథాలయాల్లో గందరగోళం...!

**- గతంలో ఉదయం 8 నుండి 11 వరకు, మధ్యాహ్నం 3 నుండి 6 వరకు- కొత్తగా ఉదయం 8 నుండి 11 వరకు, సాయంత్రం4 నుండి 7 వరకు పనివేళలు మార్పు- నాలుగు నెలల క్రితమే పనివేళల సమయాలను మార్పు చేసిన డైరెక్టర్- కానీ బోర్డుల్లో మారని పనివేళల సమయాలు - తాళం వెసి ఉండటాన్ని చూసి వెనక్కి తిరిగి వెళ్లిపోతున్న పాఠకులు**


బికెఎస్ శాఖాగంథ్రాలయం బోర్డులో పాత పనివేళలు

**అనంతపురం న్యూటౌన్, జూలై 16 ప్రభాతవార్త**

జ్ఞానాన్ని సంపాదించుకోవడానికి పాఠకులు గ్రంథాలయాలకు వెళ్తుంటారు. కానీ అలాంటి శాఖాగ్రంథాలయాల్లో గందరగోళం నెలకొంది. పనివేళల సమయాలను డైరెక్టర్ మార్పు చేసినప్పటికీ ఆ పనివేళల సమయాలను బోర్డుల్లో మార్పు చేయకుండా పాత పనివేళల సమయాలనే ఉంచడం గమనార్హం.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో గ్రేడ్-1 గ్రంథాలయాలు నాలుగు, గ్రేడ్-2 గ్రంథాలయాలు ఎనిమిది, గ్రేడ్-3 గ్రంథాలయాలు 58 మొత్తం 70 ఉన్నాయి. అందులో గ్రేడ్-1, గ్రేడ్-2 గ్రంథాలయాలు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనివేళలు, మిగిలిన గ్రేడ్-3 గ్రంథాలయాలకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పనిచేసేలా పనివేళలను ఆ శాఖ నిర్ణయించింది. శుక్రవారం సెలవు. అదే పనివేళల్లోనే పాఠకులు గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలు, పత్రికలను చదివి జ్ఞానాన్ని పెంచుకుంటున్నారు. అయితే గ్రేడ్-3 గ్రంథాలయాలకు పనివేళలను ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు మార్పు చేస్తూ ఆ శాఖ డైరెక్టర్ దాదాపు నాలుగు నెలల క్రితమే జిల్లా సెక్రెటరీలకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా సెక్రెటరీ కూడా పనివేళలను మార్పు చేయాలని శాఖ గంథ్రాలయాల సెక్రెటరీలకు ఆదేశాలు జారీ చేశారు. కానీ చాలా శాఖగంథ్రాలయాల్లో కొత్త పనివేళలను బోర్డులో మార్పు చేయలేదని తెలిసింది. అందులో భాగంగా జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న బుక్కరాసముద్రం శాఖ గంథ్రాలయం బోర్డులో పాత పనివేళలు ఉండటమే అందుకు నిదర్శనం. చాలా శాఖ గ్రంథాలయాల బోర్డుల్లో ఉన్న పాత పనివేళలను చూసి పాఠకులు శాఖ గ్రంథాలయాలకు వచ్చి చూడగా...అక్కడ తాళంవేసి ఉండటంతో వెనక్కి వెళ్తున్నారు. ఈ పరిస్థితి గత నాలుగు నెలలుగా నెలకొంది. బోర్డులో పనివేళలు మార్పు చేయడానికి కొంత సమయం పడుతుంది. కానీ పలు శాఖ గ్రంథాలయాల సెక్రెటరీలు కొత్త పనివేళలను కూడా మార్పు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో పాఠకులు గందరగోళానికి గురవుతున్నారు. కనీసం ఇప్పటికైనా ఆ శాఖ డైరెక్టర్, జిల్లా సెక్రెటరీ స్పందించి కొత్త పనివేళలు మార్పు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న శాఖ గంథ్రాలయాల సెక్రెటరీలపై చర్యలు తీసుకోవాలని పాఠకులు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

### పనివేళలు మారాయి : జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ రమ

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 70 గ్రంథాలయాలున్నాయి. అందులో గ్రేడ్-1 నాలుగు, గ్రేడ్-2 ఎనిమిది, గ్రేడ్-3 58 మొత్తం 70 ఉన్నాయి. గ్రేడ్-3 గ్రంథాలయాలకు గతంలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి 6 గంటల వరకు పనివేళలు ఉండేవి. కొత్తగా ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు పనివేళలను డైరెక్టర్ దాదాపు నాలుగు నెలల క్రితం మార్పు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కొత్త పనివేళలను బోర్డుల్లో మార్పు చేయాలని తాను కూడా సెక్రెటరీలకు ఆదేశాలు జారీ చేశాను. చాలా చోట్లు బోర్డుల్లో పనివేళలు మార్పు చేశారు. ఇంకా ఎక్కడైనా పనివేళలు మార్పు చేయకపోతే వెంటనే మార్పు చేసేలా చర్యలు తీసుకుంటాం.

# అనంతపురం జిల్లా పోలీస్ అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశం - జిల్లా ఎస్పి పి.జగదీష్


కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి జగదీష్

**అనంతపురం కలెక్టరేట్, జూలై 16 ప్రభాతవార్త**

స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని పోలీసు అధికారులతో బుధవారం అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశం జిల్లా ఎస్పి పి.జగదీష్ నిర్వహించారు. జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు మరియు ఇతర కేసుల నమోదు, ఛేధనల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, సిడి ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలని, ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసుల పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుందన్నారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించి, ప్రజాజీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడం పోలీసుల భాధ్యతన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాంగ్ రూట్‌లో వచ్చే వాహనాలపై, ఓవర్‌లోడ్, ట్రిపుల్ రైడ్, హెల్మెట్ లేకుండా, రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై ఈ చలాన ద్వారా ఫైన్లు విధించాలని ఆదేశించారు. కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు మిగతా 4 లో...

# జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌ని కలిసిన తెదేపా సీనియర్ నాయకులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి

**అనంతపురం, జులై 16, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత, పి జె ఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి బుధవారం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ని ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పెరుమాళ్ళ జీవానంద రెడ్డి తననుకలిసిన విలేకరులతోమాట్లాడుతూ మహిళల అభివృద్ధికోసం మహిళలకు చేయూతనందించే విధంగా పామిడి మండలం గజరాంపల్లి గ్రామం లో వ్యాలీ గ్రీన్ గార్మెంట్ ఇండస్ట్రీ ఏర్పాటు చేశామన్నారు. 1000 మంది వరకు వ్యాలీ గ్రీన్ గార్మెంట్ ఇండస్ట్రీలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. గజరాంపల్లి చుట్టుపక్కల గ్రామాల నుంచి ఎక్కువగా వస్తున్నారన్నారు. 4000 మంది మహిళలకు వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో ట్రైనింగ్ ఇచ్చామన్నారు.నిరుద్యోగంని ప్రారదోలాలని ఈ ఇండస్ట్రీ పెట్టామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కియో పరిశ్రమ తర్వాత ఉమ్మడి అనంతపురం జిల్లాలో చిన్న పల్లెలో ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పెరుమాళ్ళ జీవానంద రెడ్డి కృషిని ఈ సందర్భంగా అభినందించారు.

# ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయండి కన్వీనర్



మండల కన్వీనర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం జూలై 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని పోలేపల్లి గుండి గాని పల్లి బ్రహ్మసముద్రం గ్రామాలలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బ్రహ్మసముద్రం మండలం లోని పోలేపల్లి గ్రామంలో ఉదయం 9.00గంటలకు, గుండిగానిపల్లి గ్రామంలో 11:00 గంటలకు, బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో మధ్యాహ్నం 1.00 గంటకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొంటారు. కావున బ్రహ్మసముద్రం మండలంలోని అన్ని శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీ లు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జ్ లు, గ్రామకమిటి అధ్యక్షులు, గ్రామ ప్రధాన కార్యదర్శులు, డీలర్లు, ఫీల్డ్ అస్టెంట్లు, యానిమెటర్లు, బూత్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు పత్రికా ప్రకటన ద్వారా తెలియ చేశారు.

## గ్రామాల్లో వైద్యాధికారి పర్యటన

బ్రహ్మసముద్రం జూలై 16 ప్రభాతవార్త



గ్రామాలలో పర్యటిస్తున్న డాక్టర్

మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి, వేపులపర్తి గ్రామాల్లో పర్యటించి ప్రజల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఎఫ్ డి పి కార్యక్రమంలో భాగంగా దీర్ఘకాల జబ్బులైన బిపి షుగర్ వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా పక్కనే ఉన్న అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేశారు. అనంతరం వేపులపర్తి సబ్ సెంటర్ ను సందర్శించి రికార్డులు పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామంలోని ఆర్ఎంపి లను పిలిపించి మీరు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని చిన్న పిల్లలు, గర్భవతులకు చికిత్స చేయరాదని పరిధికి మించి బాధపడుతున్నట్లయితే రోగిని సమీప ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయాలని కోరారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ వర్షాకాలం కాబట్టి మలేరియా, డెంగ్యూ చికెన్ గునియా, టైఫాయిడ్, అతిసార వచ్చే అవకాశము నందు వల్ల ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని ఇంటి పరిసరాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని కాచి చల్లార్చి వడగట్టిన మంచి నీటిని తాగాలని వంట పాత్ర మీద మూతలు పెట్టుకోవాలని ఏ పూటకు ఆ పూట వేడివేడిగా వంట చేసుకుని తినాలని తెలిపారు. గ్రామంలోని మంచినీళ్ల ఓవర్ హెడ్ ట్యాంక్ ను పరిశీలించి ప్రతి 15 రోజులకు ఒకసారి ట్యాంకును శుభ్రపరచి క్లోరినేషన్ చేయాలని పంచాయతీ కార్యదర్శికి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జాన్సన్, ఎం ఎల్ హెచ్ పీ లు లక్ష్మీ, ద్రాక్షాయణి, ఉపేంద్ర, చైత్ర, షైనీ, ఆశా కార్యకర్తలు అనసూయ, తిమ్మక్క, మారెక్క, మహాలక్ష్మి, మహంతమ్మ పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గంలో భూ సమస్యలపై చర్యలు తీసుకోవాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



కళ్యాణదుర్గం భూసమస్యలపై ఆర్డిఓ వసంత బాబుకు ఫిర్యాదు చేస్తున్న బిజెపి నాయకులు

కళ్యాణదుర్గం, జూలై 16 ప్రభాతవార్త :

కళ్యాణదుర్గం రూరల్ మండలం కడదరకుంట గ్రామానికి చెందిన హనుమంత రెడ్డి, అన్నదమ్ములు 1975 సంవత్సరంలో కొనుగోలు చేసి సాగు చేస్తున్న 6 ఎకరాల భూమిని, అదే గ్రామానికి చెందిన నిజాంవలి సోదరులు దౌర్జన్యంగా సాగు చేస్తున్నారని బుధవారం ఆర్డీవో వసంత బాబుకు బిజెపి అనంతపురం పార్లమెంటు జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ నిజమైన రైతులు భూములను అక్రమంగా సాగు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కదరంపల్లి గ్రామానికివెళ్లి బాధితునికి అండగా నిలుస్తూ ఆందోళన చేయాల్సి ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముప్పూరి దేవరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బంగారు మల్లారెడ్డి, కోకన్వీనర్ గంగాధర్, సీనియర్ నాయకులు చెక్కాసుబ్రహ్మణ్యం,నరసింహమూర్తి యాదవ్, ఆంజనేయులు, రామకృష్ణ, సునీల్, నాగరాజు, నగేష్, పవన్, మహేష్, బండి సుధా,హనుమంత్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి బాధిత రైతులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీలు

### ముందుగానే మూసేసిన దుకాణాలు

కనేకల్లు జూలై 16 ప్రభాతవార్త



ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారులు

మండలంలో ఎరువుల దుకాణాలు తనిఖీలకు ఏ అధికారి వచ్చిన బయట నుండి రాకముందే ఎరువుల దుకాణాలన్నీ బందు చేస్తున్నారు. వీటిపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ప్రతి షాపుకి పెద్ద పెద్ద గోడౌన్లు ఉన్నాయి ఎప్పుడు వచ్చినా కోరమండల్ ఇలాంటి వాటి మీద పడి అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. కనేకల్ మండలం లో కమీషనర్ మరియు డైరెక్టర్ వ్యవసాయ శాఖ వారి ఆదేశాల మేరకు సెంట్రల్ ఫర్టిలైజర్స్క్వాడ్స్ ఎరువులు దుకాణాలను బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృందం ఎన్ సాల్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు వారు మరియు నరేంద్ర భూపతి విజిలెన్స్ ఇన్స్పెక్టర్ కర్నూల్ ఆర్ బాలు నాయక్ ఏవో టెక్నికల్ పాల్గొన్నారు. కనేకల్ క్రాస్ లోని కోరమండల్ ఎంటర్ప్రైజెస్ దుకాణంలో తనకి నిర్వహించారు . రిజిస్టర్లు మరియు స్టాక్ నిల్వలను పరిశీలించారు. తదుపరి కనేకల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు ఎరువుల పంపిణీ తీరును మరియు స్టాక్ నిలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా తనిఖీ బృందం రైతులతో మాట్లాడడం జరిగింది.యూరియా కొరత ఉందని వరి సాగుకు యూరియా అవసరం ఉందని యూరియా నిల్వలను అధికంగా ఉంచాలని రైతులు బృందం ని కోరారు. దానికి తనిఖీ బృందం యూరియా నిలువలను రైతు సేవ కేంద్రాల్లో కూడా నిలువ చేస్తున్నామని రైతులకు ఎటువంటి కొరత రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జగదీష్ రైతులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన ఈడిగ సంఘం నాయకులు



మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం జూలై 16 ప్రభాతవార్త

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను హిందూపురం ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. నియోజకవర్గ పర్యటనకు మంత్రి వచ్చిన సందర్భంగా మధ్యాహ్నం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో సంఘం నాయకులు రామకృష్ణప్ప, ఆదిమూర్తి, కిరణ్ కుమార్ గౌడ్, లక్ష్మీపతి, శ్రీనివాసులు కలిశారు. తమ కులస్తులకు స్మశాన వాటిక లేదని ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈడిగ సంఘం ఆధ్వర్యంలో లాభా పేక్ష లేకుండా పాఠశాల నిర్వహించేందుకు కూడా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని మంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు స్థల పరిశీలన చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు తెలిసింది.

## అబద్ధపు హామీలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

### దీపికకు జగన్ సూచన



జగన్ తో మాట్లాడుతున్న దీపిక

హిందూపురం టౌన్ జులై 16 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం విజయవాడలోని తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణురెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాబు షూరిటీ మోసం గ్యారంటీ చంద్రబాబు రీకాలింగ్ కార్యక్రమాన్ని నియోజక వర్గంలోని ప్రతి ఇంటింటికి తీసుకువెళ్లాలని, అదేవిధంగా గత ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా జగన్ దీపిక వేణురెడ్డిలకు సూచించారు. ప్రజలతో మమేకమై పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా దీపికకు జగన్ సూచించారు.

## మంత్రికి ఘన స్వాగతం

హిందూపురం టౌన్ జులై 16 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా హిందూపురం నియోజకవర్గంలో బుధవారం పర్యటించేందుకు ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ వచ్చారు. రాష్ట్ర సరిహద్దు బాగేపల్లి టోల్గేట్ వద్ద మంత్రికి ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యదర్శులు శ్రీనివాసరావు, డాక్టర్ సురేంద్ర, వీరయ్య, బాలాజీ, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప,మున్సిపల్ చైర్మన్ రమేష్, మాజీ చైర్మన్ అనిల్ కుమార్, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్, సీనియర్ నాయకులు మంగేష్, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మండల కన్వీనర్ రాము, పవన్ కుమార్ తదితరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

## సూపర్ సిక్స్ అందించటమే కూటమి ధ్యేయం

### సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో యువనేత కాలువ భరత్

గుమ్మఘట్ట జూలై 16 ప్రభాతవార్త



సుపరిపాలన కార్యక్రమంలో యువనేత కాలువ భరత్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మిద్దింటి ధానవేంద్ర తదితరులు

సూపర్ సిక్స్ అందించటమే కూటమిధ్యేయం అని ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు యువనేత కాలువ భరత్ అన్నాడు మండల పరిధిలోని కెపి దొడ్డి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో తల్లికివందనం, సిలిండర్, పెన్షన్ మూడు పథకాలను ఇప్పటికే ప్రజలకు అందాయి సూపర్ సిక్స్ అందించటమే కూటమి యొక్క ధ్యేయం గా కూటమి ప్రభుత్వం ప్రజలు కొరకు పని చేస్తుంది రాష్ట్రం లక్షల కోట్లు ఆర్థిక భారం ఉన్న చంద్రబాబు నాయుడు వచ్చిన తర్వాత ఎన్నికల్లో హామీ ఇచ్చిన పథకాలను సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నారు కూటమి ప్రభుత్వాన్ని.ఇది మంచి ప్రభుత్వం గా ప్రజల్లో చెరగని ముద్ర వేశారు కూటమి ప్రభుత్వం ఉన్నంత వరకు ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో యువనేత కాలువ భరత్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మిద్దింటి ధానవేంద్ర కేపి దొడ్డి నాగరాజు టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ సర్పంచ్ నాగరాజు రంగస్వామి గంగాధర కుషాల్ సత్యనారాయణ రెడ్డి శివ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయురాలికి ఘన వీడ్కోలు

పుట్టపర్తి (కల్చరల్), జూలై 16, ప్రభాతవార్త



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం

పుట్టపర్తి లోని గోకులం పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలు రాధారాణికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆమె ఉపాధ్యాయురాలుగా పాఠశాల అభివృద్ధికి పిల్లల తల్లిదండ్రులతోను పిల్లల విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారనీ వక్తలు కొనియాడారు. ఆమె ఇలాగే మరిన్ని సేవలు అందించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహా రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు ఖాదర్ వలి, ప్రసాద్ ఉపాధ్యాయులు పి.వి. రమణారెడ్డి,కళ్యాణి, రాంమోహన్ రెడ్డి,ఇందిర,సునీత,సుజాత సుధాకర,అనిత, చంద్రకళ,శకుంతల ,శంకర్ ,సుబ్బారెడ్డి తదితర మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుత్తి ఆర్ఎస్‌లో చోరీ

గుత్తి, జూలై 16 ప్రభాతవార్త



చోరీ జరిగిన దృశ్యం

గుత్తి ఆర్ఎస్ పట్టణంలోని ఆర్కె ఫంక్షన్ హాల్‌లో ఓ వాచ్‌మెన్ ఇంట్లో చోరీ జరిగింది.. దేవరకొండ గ్రామానికి చెందిన తిమ్మప్ప అనే వ్యక్తి నాలుగు సంవత్సరాలుగా స్థానికంగా ఫంక్షన్ హాల్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. రాత్రి ఫంక్షన్ హాల్‌లో నిద్రించగా అతని క్వార్టర్స్ లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు. బీరువాలో వుంచిన 60 గ్రాముల బంగారు, 13 వేల రూపాయల నగదును అపహరించారు. ఈ సంఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# కాంగ్రెస్ నాయకుడు బాల నరేంద్ర కుమార్‌కు భారీ జన సందోహం మధ్య అంత్యక్రియలు

### స్మశాన వాటిక వరకు వెంట నడిచిన రఘువీరారెడ్డి

కళ్యాణదుర్గం, జూలై 16 ప్రభాత వార్త:



కాంగ్రెస్ నాయకుడు బాల నరేంద్ర కుమార్ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న సిడబ్ల్యుసి సభ్యుడు రఘువీరారెడ్డి

కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాల నరేంద్రకుమార్ అలియాస్ బాల బాబు భౌతిక కాయానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, సిడబ్ల్యుసి సభ్యుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి, రఘునాథ రెడ్డి బాలబాబు బౌతిక కాయం పై పూల హారాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల నడుమ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కళ్యాణదుర్గం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ కౌన్సిలర్ గా, పిసిసి సభ్యుడుగా, మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఆయన సుదీర్ఘకాలం రాజకీయాలలో చురుకుగా పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలలో ప్రత్యేకతను చాటుకున్నారని అన్నారు. ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో కరణం మల్లికార్జున బాబుతో పాటు బంధుమిత్రులు కాంగ్రెస్ పార్టీ కళ్యాణదుర్గం ఇంచార్జ్ రామ్ భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా పాస్టర్ హెచ్ సురేష్

### - ఘనంగా పాస్టర్ వేల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం-పాస్టర్లుకు నిత్యావసర సరుకుల పంపిణీ

గుమ్మఘట్ట జూలై 16 ప్రభాతవార్త



ఎన్నికైన పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



పాస్టర్ హెచ్ సురేష్

అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజ్ ఆదేశాల మేరకు దేవునికి మహిమ కరముగా జరిగిన సేవకుల ఆత్మీయ సదస్సుకు మరియు నూతనంగా అసోసియేషన్ కమిటి ని నియమించడం జరిగింది ఈ నూతన కమిటీని నియమించటానికి అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పాస్టర్ మార్క్ గారు మరియు జిల్లా ని.ది మెంబర్ జాషువ పాల్గొని నూతన కమిటీని నియమించారు నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా పాస్టర్ వరప్రసాద్,పాస్టర్ బసవరాజు,పాస్టర్ విరేష్,పాస్టర్ జాషువా,పాస్టర్, విజయ్ కుమార్ నాగరాజు హీరేహాల్, కమిటి అధ్యక్షులుగా వెంకటాంపల్లి సురేష్,ఉపాధ్యక్షులు కేంచనపల్లి మోషే, వర్కింగ్ ప్రెసిడెంట్ గా హరికృష్ణ, సెక్రెటరీ గా పి సతీష్ దానియేలు, జాయింట్ సెక్రటరీ జాన్సన్, ట్రెజరర్ గా జాన్ పాల్, జాయింట్ ట్రజరర్ కలుగోడు మనోజ్,ని.ది మెంబెర్స్ గా రంగచేడు మోషే,మురిడి సురేష్, ఎర్రగుంట కృప, బొమ్మనహాళ్ పాల్, మండలాల కన్వీనర్లు గా రాయదుర్గం టౌన్ కన్వీనర్ గలగల రమేష్,రాయదుర్గం రూరల్ కన్వీనర్ గా విక్రమ్, గుమ్మగట్ట మండల కన్వీనర్ గా సవరప్ప,కనేకల్ మండల కన్వీనర్ గా కృపావరం , బొమ్మనహాళ్ మండల కన్వీనర్ జయరామ్, డి హిరేహాల్ మండల కన్వీనర్ గా ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు తదనంతరం పాస్టర్లకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమములో ఇంకా అనేకులు పాల్గొన్నారు.



నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి

కనేకల్లు జూలై 16 ప్రభాతవార్త



కరపత్రాలను పంచుతున్న తెదేపా నాయకులు

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ నాయకులు మాల్యం శరబన్నగౌడ అన్నారు. మండల పరిధిలోని మాల్యంగ్రామంలో మూడవరోజు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా డోర్‌టుడోర్ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ జనసేన మరియు బీజేపీ నాయకులు ఉప్పరప్రభాకర్, శరవణగౌడ్ కురుబ సూర్య,కురుబ వండ్రా, గురుస్వామి చిన్నమాబు,పవన్‌ఉప్పర, ఫోటో స్టూడియో జిలాన్, డీలర్ ఆది నారాయణ డీలర్ మాజీ రేషన్ డీలర్ మారెప్ప మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎల్లప్ప పింజరి వన్నూరుస్వామి బోయ డీలర్ స్వామి ,బోయ నాగరాజు చంద్ర ,హరి ,మాల్యం ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ రామన్న గొల్ల రమేష్ బూత్ కన్వీనర్లు బూత్ ఇంచార్జులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

చిలమత్తూరు, జూలై 16 ప్రభాతవార్త



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ఈ నెల 27, 28 తేదీల్లో కదిరిలో నిర్వహించనున్న సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కార్మిక కర్షక కార్యాలయంలో బుధవారం సిపిఎం పార్టీ నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి ప్రతినిధులతో పాటు రాష్ట్రస్థాయి నాయకులు హాజరయ్యే ఈ మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించే వేదికగా నిలవనున్నట్లు తెలిపారు. గతంలో ఇళ్లు లేని నిరుపేదలకు భూ పోరాటాల ద్వారా స్థలాలు ఇప్పించిన ఘనచరిత్రను గుర్తు చేస్తూ, బడుగు బలహీన వర్గాల కోసం సిపిఎం నిరంతరం పోరాడుతుందన్నారు. ప్రతి కార్యకర్త కూడా మహాసభ విజయానికి కృషి చేయాలని కోరుతూ కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధారెడ్డి, మండల కార్యదర్శి వెంకటేష్, రామచంద్ర, సుధాకర్, నాగరాజు, నారాయణప్ప, మంజు, అశోక్‌రెడ్డి, నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండ ప్రాంతంలో అధికమవుతున్న జింకలు..!

### - పంటలను దెబ్బతీస్తున్నాయని వాపోతున్న రైతులు
### - పలు గ్రామాల్లో వేటగాళ్ల చేతికి చిక్కుతున్న వైనం



ఉరవకొండ మండలం వెలిగొండ గ్రామంవద్ద వ్యవసాయ భూముల్లో గుంపులు గుంపులుగా కనిపిస్తున్న జింకలు

ఉరవకొండ, జూలై 16 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రాంతంలో జింకలు అధికమవుతున్నాయి. నియోజకవర్గం లోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, బెలుగుప్ప, కూడేరు మండలాల్లోని ఏగ్రామ పరిసరాల్లో చూసినా పదుల సంఖ్యలో జింకలు నిత్యం కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉదయం,సాయంత్రం వేళల్లో జింకల మందలు రోడ్లు దాటుకుంటూ వ్యవసాయ భూములగుండా తమస్థావరాలకు పరుగులు పెడుతూ కనిపిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల క్రితం వరకు మనం కేవలం జూలలో మాత్రమే చూడగలిగిన జింకలు ఇప్పుడు మన కళ్లముందరే నిత్యం తారసపడుతున్నాయి. అయితే జింకలు ఆహార సమపార్జన కోసం ఎక్కువగా పంట పొలాలపై దాడులు చేస్తుండటంతో రైతులు నష్టపోవాల్సి వస్తోంది. ఒక్కోసారి 10 నుంచి 20 జింకలు పంటలపై దాడిచేసి చెట్లను పీకేసీ చెట్లు,కాయలను తిని నష్టం కలిగిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా జింకలు ప్రతినిత్యం వేటగాళ్ల బారినపడి ప్రాణాలు సైతం కోల్పోతున్నాయి. జింకలను పట్టుకోవడం కోసం కొందరు వేటగాళ్ళు ఉచ్చులను బిగించి వాటిలో అవి పడగానే గుట్టుచప్పుడు కాకుండా గొర్రెలు, మేకల మాసం విక్రయించినట్లు విక్రయించుకొని సొమ్ము చేసుకొంటున్నట్లు తెలుస్తోంది. క్రిష్ణ జింక మన రాష్ట్ర జంతువుకాగా దాన్ని కూడా వేటగాళ్ళు వేటాడుతున్నట్లు తెలుస్తోంది. అటవీశాఖ అధికారులు జింకల సంరక్షణకు చర్యలు చేపట్టాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు. మండల పరిధిలోని ప్రసిద్ధ పర్యాటక క్షేత్రమైన పెన్నహోబిళంలో జింకల పార్కులను ఏర్పాటు చేయాలని చెబుతున్నారు. ఇక్కడ జింకల పార్కు ఏర్పాటుకు కొన్ని సంవత్సరాలుగా ప్రతిపాదనలు ఉన్నాయని వాటిని ఇప్పటికైనా పరిగణిలోకి తీసుకొని ఆచరణలో పెట్టాలని కోరుతున్నారు.

## అధినేతను ఆలింగనం చేసుకున్న గోరంట్ల "పంకా" వాల్మీకులు

గోరంట్ల జులై 16 ప్రభాతవార్త



జగన్ కలసిన సర్పంచు రామాంజనేయులు.



జగన్ కు బొకే ను అందజేస్తున్న వైసిపి నేత నాగరాజు

మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం విజయవాడ లోని తాడేపల్లి లో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గోరంట్ల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోరంట్ల మండలం బోయ సామాజిక వర్గ నేతలు బూదిలి సర్పంచ్ రామాంజనేయులు, కోట కమ్మవారి పల్లి కి చెందిన గుడిసె నాగరాజు, బోయ ఆదినారాయణ తదితరులు పార్టీ జిల్లా అధ్యక్షురాలు మరియు మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ తో కలసి తమ అభిమాన నేత జగన్మోహన్ రెడ్డిని కలిసి తమ ఆత్మీయతను పంచుకున్నారు.ఈ సందర్భంగా గోరంట్ల మండలం నాయకులు బూతులు బోయ ఆంజనేయులు, కమ్మవారిపల్లి గుడిసె నాగరాజు, గౌని వారి పల్లి ఆదినారాయణ తదితరులు మాట్లాడుతూ కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో సకాలంలో వర్షాలు పడక రైతులు వలసలు వెళుతున్నారని మీరు ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతులు రుణమాఫీ చేయాలని రైతులను ఆదుకోవాలని జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు.

## మధ్యవర్తిత్వంను సద్వినియోగం చేసుకోండి

### జూనియర్ సివిల్ జడ్జ్ భాను

కళ్యాణదుర్గం టౌన్, జూలై 16, ప్రభాతవార్త




న్యాయమూర్తితో కలిసి ర్యాలీ చేస్తున్న న్యాయవాదులు

కేసులను పరిష్కరించు కోవడంలో మధ్యవర్తిత్వంను సద్వినియోగం చేసుకోవాలని కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ జడ్జ్ భాను పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం పట్ల ప్రజలంతా అవగాహన పెంపొందించుకోవాలని కళ్యాణదుర్గం సివిల్ కోర్ట్ న్యాయమూర్తి భాను ఆధ్వర్యంలో బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలో న్యాయవాదులు అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షదారుల వివాదాలు పరిష్కరించుకోవడానికి మధ్య వర్తిత్వం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పార్థసారథి చౌదరి, కార్యదర్శి శ్రీనివాసులు , ఉపాధ్యక్షులు రామాంజనేయులు, న్యాయవాదులు దేవేంద్ర, కృష్ణమూర్తి , పట్టాభి, దాదా ఖలందర్, తిమ్మప్ప ,బంగి రవి, రామాంజనేయులు ,ముత్యాలు, రమేష్, దిలీప్, హనుమంతరాయుడు, తులసి నాయక్ , ఏఎస్ఐ కృష్ణ, కోర్టు సూపరింటిండెంట్ రాజశేఖర్, శేషు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి కాలనీ గొల్ల హట్టికి కరెంటు లేదు..

### సమస్యను తీర్చాలని రాష్ట్ర టిడిపిఉపాధ్యక్షులకు వినతి

అగళి, జులై 16 ప్రభాతవార్త



సమస్యలను విన్నవించుకుంటున్న గ్రామస్తులు

మండల పరిధిలోని గాయత్రి కాలనీ గొల్లహట్టి గ్రామానికి అసలు కరెంటు లేక చీకట్లో మగ్గుతున్నామని మమ్మల్ని చీకట్ల నుంచి వెలుగులోకి తీసుకురావాలని సమస్యలను పరిష్కరించాలని గాయత్రి కాలనీ గొల్లహట్టి మహిళలు, పురుషులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లారు. చాలా ఏళ్లుగా ఈ సమస్యను ఎదుర్కొంటున్నామని, మా చిన్న గ్రామానికి కరెంటు వేయించి రుణం తీర్చుకోవాలని, మిమ్మల్ని జీవితంలో ఎప్పుడు మర్చిపోమని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులుకు విన్నవించుకోగా అందుకు స్పందించిన టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి స్పందించి మీ గ్రామానికి కరెంటు వేయించి సమస్యను కచ్చితంగా తీర్చుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మాజీ ఎంపిపి నరసింహప్ప, నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా.. సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నాం

## - వైసీపీ ప్రభుత్వంలో కోర్టుకు వెళ్లి పింఛన్లు ఇప్పించాం
## - కుట్టు మిషన్‌తో దుస్తులను కుట్టి ఉత్సాహ పరిచిన ఎమ్మెల్యే పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, జూలై 16 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా లోటులో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంకటాంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అలాగే గ్రామంలో సమస్యలు కూడా అడిగి తెలుసు కున్నారు. సాంకేతిక కారణాల వలన ఎవరికైనా పథకాలు అందకపోతే వాటిని వెంటనే పరిశీలించి పథకాలు వచ్చేలా చూస్తా మని హామీ ఇచ్చారు. మరోవైపు గ్రామంలో అందరితో కలిసిపోయి వారి కష్ట, సుఖాలు తెలుసు కున్నారు. అనారోగ్యానికి గురై మాజీ జడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి, నివాసానికి వెళ్లి వారిని పరామ ర్శించారు. ఒక మహిళ కుట్టు మిషన్ మీద ఉండగా ఎమ్మెల్యే సునీత కుట్టు మిషన్ ద్వారా దుస్తులు కుట్టి అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి లక్షల కోట్లు అప్పులు పెట్టిపోయాం"న్నారు. అలాంటి అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల విషయంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు అనేక హామీలు ఇచ్చారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అవన్నీ అమలు చేస్తారా లేదా అన్న ఆందోళన తమకు కూడా కల్గిందన్నారు. కానీ ఎన్ని కష్టాలు ఉన్నా.. చెప్పిన మాట ప్రకారం పింఛన్ల పెంపు దగ్గర నుంచి అన్ని హామీలు అమలు చేస్తున్నారన్నారు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ అం దిందన్నారు. అం దుకే అంతా "దటీజ్ చంద్ర బాబు" అని అంటారని సునీత వ్యాఖ్యానించారు. గత ప్రభు త్వం అమ్మ ఒడి విషయంలో మాట తప్పారన్నారు. ఇక పిం ఛన్లు, ఇతర పథకాల విషయ ంలో టీడీపీకి చెందిన వారికి, ఇవ్వ కుండా మోసం చేశారన్నారు. కానీ తాము కోర్టుకు వెళ్లి వారికి మొత్తం డబ్బు చెల్లించేలా చేశామన్నారు. వచ్చే నెల 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



టైలరింగ్ చేస్తూ మహిళలను ఉత్సాహ పరుస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# బొల్లు శ్రీనివాసరెడ్డి మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలి

## - ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని తీర్చిదిద్దాలి
## - పిఏసీఎస్ చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డిని సన్మానించిన జనసైనికులు

పామిడి, జులై 16 ప్రభాతవార్త

పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్‌గా ఎన్నికైన టిడిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని జనసైనికులు ఆకాంక్షించారు. పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డిని బుధవారం సాయంత్రం జనసేనపార్టీ నాయ కులు కత్రిమల సుబ్బు ఆద్వర్యంలో జనసైనికులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జనసేనపార్టీ నాయకులు కత్రిమల సుబ్బు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన ఆయా పార్టీల శ్రేణు లకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యతనిస్తూ తగిన గుర్తింపు ఇస్తుండటం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా బొల్లు శ్రీనివాసరెడ్డి పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన అవసరం ఎంతైనావుంద"న్నారు. బొల్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అధినాయకత్వంపై విశ్వాసం ఉంచుతూ అప్పగించిన బాద్యతను అంకితభావంతో నిర్వర్తిస్తే ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుం దని ముఖ్యమంత్రి నారా చంద్ర "బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యా ణ్, మంత్రి నారా లోకేష్ నన్ను పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్‌గా ఎన్నిక చేయటమే అందుకు నిదర్శనం అంటూ నా ఎన్నికకు సహ కరించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇన్‌చార్జ్ గ్మునూరు ఈశ్వర్, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్య క్రమంలో టిడిపి కన్వీనర్ బొమ్మా మోహన్, ప్రధాన కార్యదర్శి రాము, నాయకులు కుమార్, జనసైనికులు వడ్డే రాము తదితరులు పాల్గొన్నారు.



పిఏసీఎస్ చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డిని సన్మానిస్తున్న జనసైనికులు.

# కస్తూరిబా, పాఠశాలలో 1.60 కోట్లతో అదనపు గదుల నిర్మాణం ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, జూలై 16 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే సునీత భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కస్తూర్బా పాఠశాల యందు, చదువుతున్న బాలికలకు, మంచి విద్యను అందించాలని సదుద్దేశంతో 1.60కోట్ల ఎస్ ఎస్‌ఏ నిధులతో అదనపు భవ నాల నిర్మాణం చేపట్టామన్నారు. అలాగే ఈ భవన నిర్మాణాలు నాన్నతో కూడిన నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్ ఆదేశించారు. అలాగే కస్తూర్బా ఎస్ ఓ,సువర్ణ దగ్గరుండి పనులు నాణ్యతగా చేయించుకోవాలని సూచించారు మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా వచ్చిన తర్వాత పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారుతు న్నాయన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇప్పటికే మోడల్ స్కూల్స్, కస్తూరిబాలో, ఇతర పాఠశాలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు యల్ నారాయణ చౌదరి, కుంటిమద్ది రంగయ్య, పార్లమెంటు ఉపాధ్యక్షులు దండు ఓబు లేసు, మండల కన్వీనర్ ము త్యాలరెడ్డి, పట్టణ అధ్య క్షులు చెన్నకేశవ గౌడ్, మాడం సూ ర్య నారాయణరెడ్డి, న్యామద్ద ల కిష్టప్ప, అంకె అమ"ంంద్ర, వడ్డే దుర్గ, అమరేందర్ రెడ్డి, కాన శివారెడ్డి, అధికారులు నాయకులు పాల్గొన్నారు.



అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# పామిడిని అభివృద్ధి పథంలో నిడిపిస్తాం

## - డిప్యూటీ ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన అశ్వర్థమనాయుడు

పామిడి, జులై 16 ప్రభాతవార్త

ప్రజాప్రతినిధులు అధికారుల సమన్వయంతో పామిడి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించటానికి కృషి చేస్తామని డిప్యూటీ ఎంపిడిఓ అశ్వంథ్మ నాయుడు పేర్కొన్నారు. పామిడి డిప్యూటీ ఎంపిడిఓగా అశ్వర్థ మనాయుడు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావటంలో బాగంగా ప్రభుత్వం ఈఓఆర్డి పోస్టులకు స్వస్తి పలుకుతూ ఇదివరకెన్నడూ లేనివిధంగా డిప్యూటీ ఎంపిడిఓ పోస్టులకు శ్రీకారం చుట్టింది. దీంతో యాడికి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూన్న అశ్వర్థమనాయుడు సాధారన బదిలీల ప్రక్రియలో గత నెల 12న పామిడి మేజర్ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఈనేపద్యంలో డిప్యూటీ ఎంపిడిఓగా పదోన్నతి పొందిన అశ్వర్థమనాయుడు ఇక్కడ బాధ్యతలు చేపట్టడం గమనార్హం. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటామని వారు నేరుగా సమస్యలను మా దృష్టికి తీసుకొస్తే తక్షణం స్పం దించి పరిష్కారానికి పాటుపడుతూ ప్రభుత్వ పథ కాలను ప్రజలకు అందించటానికి చర్యలు చేపడుతూనే ప్రజాభ్యున్నతి, మండలాభివృద్ధే లక్ష్యం గా ముందుకు సాగుతామని అశ్వర్థమనాయుడు వెల్ల డించారు. అనంతరం డిప్యూటీ ఎంపిడిఓగా బాధ్య తలు చేపట్టిన అశ్వర్థమనాయుడుకు పలువురు అభినందనలు తెలియజేశారు.



అశ్వర్థమనాయుడు.

# తొలకరి వర్షం పడిన వెంటనే దీపపు ఎరలను అమర్చుకోవాలి

## - కీటక విభాగం శాస్త్ర వేత్త జాహ్నవి

శింగనమల, జులై 16 ప్రభాతవార్త

రైతులు తొలకరి వర్షాలు పడిన వెంటనే పొలంలో దీపపు ఎరలను అమర్చుకోవడం ద్వారా పెంకుపురుగులు ఆకర్షితమై దీపపు ఎరకింద అమ ర్చుకున్న పురుగు మందు ద్రావణంలో పడి చనిపోతాయని, తద్వారా దాదాపు 50 శాతం పురుగులు నివారించ వచ్చని కీటక విభాగం శాస్త్ర వేత్త ఎం.జాహ్నవి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని రాచేపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలోని ఇరువెందుల గ్రామంలో వేరుశనగ పొలాలను పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రేకుల కుంట వ్యవసాయ పరిశో ధన కేంద్రం నుంచి కీటక విభాగం శాస్త్ర వేత్త ఎం.జాహ్నవి పరిశీలించారు. అక్కడ రైతులు మాట్లాడుతూ.. వేరుశనగ పంటను మే నెల మొదటి వారంలో సాగు చేశామని, వేరుపురుగు ఉధృతి అధికంగా ఉందని తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేరుపు రుగు ఎక్కువగా తేలిక నేలల్లో కనిపిస్తాయి. మొక్కల వేర్లను తినివేయడం వల్ల మొక్కలు చనిపోతాయని తెలిపారు. వేరు పురుగు నివార ణకు కార్బోఫురాన్ త్రీజి గుళికలు ఎకరాకు 10 కెజిలు లేదా పిప్రోనిల్ 0.3 శాతం 10 కిలోల చొప్పున మొక్కల మొదల్ల దగ్గర గుంతలు చేసి వేయా లన్నారు. విత్తనం వేసే సమయంలో సాళ్లల్లో మెటారైజియం ఎనెసోప్లి కల్చర్‌ను రెండు కిలోలు 100 కిలోల పశువుల ఎరువులో కలుపుకుని ఎకరం పొలంలో వేసుకోవాలి. ఈ విధంగా చేసినట్లైతే వేరుపురుగును సమర్థ వంతంగా నివారించ వచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్ కుమార్, రాచేపల్లి, సలకం చెరువు రైతు సేవా కేంద్రం వ్యవసాయ సిబ్బంది నాగేశు, అరుణ, రైతులు పాల్గొన్నారు.



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్ర వేత్తలు




దీపపు ఎరకు ఆకర్షితమై పడిన పురుగులు

# బదిలీల టీచర్లకు అందని జీతాలు - ఆపస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త

2025 బదిలీల వలన జూన్ నెలలకు సంబంధించిన జీతాలు ఇంతవరకు చాలా మంది ఉపాధ్యాయులకు అందలేదు. పిఎస్ హెచ్‌ఎంలకు, ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడీలు లేవని ఇంత వరకు జీతాలు పెట్టలేదు. అప్‌గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలలకు డిడిఓ పోస్ట్ శాంక్షన్ చేసి వారికి కూడా జీతాలు అంతే విధంగా చర్యలు తీసు కోవాలని కోరినట్లు ఆపస్ నేతలు తెలిపారు. ఉపాధ్యా యులు డిడిఓ, ఎంఈఓ, ఎంఆర్సి సిబ్బందిని సంప్రదించగా పొజి షన్ ఐడిలు రాలేదు, వచ్చిన వెంటనే చేస్తామంటున్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరగా పొజిషన్ ఐడిలు క్రియేట్ చేసి జీతాలు మంజూరు తీసేగా దిశగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) అనం తపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. చాలా మండలాలలో ఉపాధ్యాయులు రిలీవర్ లేక పాత స్థానాలలో పనిచేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి మండలంలో ఉపాధ్యా యులను సర్దుబాటు చేసి బదిలీ అయినా ఉపాధ్యాయులను కొత్త స్థానాలకు పంపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వారు తెలిపారు.



ఆపస్ నేత

# రక్షణ కల్పించే పోలీసులకు గృహ వసతి కల్పించేందుకు ప్రాధాన్యత: ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి

### భరత్ రెడ్డి, పోలీస్ ఐజిపి వర్తిక కటియార్, జిల్లా ఎస్పీ డా. శోభారాణి

బళ్లారి, జూలై 16 ప్రభాతవార్త

నగరంలోని డీఏఆర్ ప్రాంగణంలో రూ. 8 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 36 పోలీసు సిబ్బంది గృహాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి మాట్లాడుతూ, పోలీసు అధికారులు రాత్రింబవళ్లు విధులు నిర్వర్తించడం ద్వారా ప్రజలను, వారి కుటుం బాలను రక్షిస్తారని అన్నారు. అటువంటి అధికారులకు వారి కుటుంబాల సౌకర్యార్థం ఇళ్లు అందించడం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ఆయన అన్నారు. రూ. 8 కోట్ల అంచనా వ్యయంతో 36 పోలీసు సిబ్బంది గృహాల నిర్మాణాన్ని ప్రతిపాదించగా, నేడు భూమి పూజ చేయడం ద్వారా పోలీసు గృహ నిర్మాణ పనులను ప్రారంభినట్లు చెప్పారు. పనుల నాణ్యతను కాపాడుకోవాలని, పనులు వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా బళ్లారి ఐజీపీ వర్తికా కతియార్, ఎస్పీ డాక్టర్ శోభారాణి, ఏఎస్పీ రవికుమార్, డీఎస్పీ నందారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుబ్బరాయుడు, చానల్ శేఖర్, హగరి గోవింద తదితరులు పాల్గొన్నారు.



నూతన పోలీసు వసతి గృహాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

# ఆర్డిటి సంస్థకి ఎఫ్‌సిఆర్‌ఏని వెంటనే రెన్యూవల్ చేయాలి

## - నిరుద్యోగులకు విన్సెంట్ ఫెర్రర్ లైబ్రేరీ వజ్రాయుధం లాంటిది
## - లిబర్టి ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ బి.కుళ్లాయప్ప

శింగనమల, జులై 16 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని డిజిటల్ సెంట్రల్ లైబ్రేరీ ముందు లిబర్టీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుద్యోగుల విద్యార్థులతో కలిసి విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి సేవ్ ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ చేయాలని నినాదాలు చేశారు. అనంతరం లిబర్టీ ఎడ్యుకేషన్ సొసైటీ ఫౌండర్ బి.కుళ్లాయప్ప మాట్లాడుతూ.. ఆర్డిటి సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పేదలకు కొన్ని సంవత్సరాలుగా విద్య, ఉపాధి వైద్యం, ఇళ్ల నిర్మాణం వ్యవసాయ పనిముట్లు, క్రీడలు మొదలైన రంగాల్లో పేద ప్రజలకు ఎనలేని సేవలు చేస్తూ వస్తోందని, జిల్లాలో దాదాపు 5 లక్షల మంది ఆర్డిటి సంస్థ ద్వారా లబ్ది పొందుతున్నారన్నారు.

వందల మంది విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల్లో చదివి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పని చేస్తున్నారని, ఈ సెంట్రల్ లైబ్రేరీని కూడా ఆర్డిటి సంస్థ సొంతనిధులతో డిజిటల్ లైబ్రేరీగా నిర్మించడం జరిగిందన్నారు. ఈ లైబ్రేరీ ద్వారా అనేక వేల మంది నిరుద్యోగులు ఇక్కడ కాంపిటే టివ్ ఎగ్జామ్స్‌కి ప్రిపేర్అ వుతూ చాలా మంది ఉద్యోగాలు సంపాదిస్తున్నారని, ఇన్ని సేవలు చేస్తున్న ఆర్డిటి సంస్థకు కేం ద్ర ప్రభుత్వం ఇతర దేశాల నుం చి వచ్చే విరాళాలు రాకుండా ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ చేయ కుండా ఆపేశారని, కావున కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యూవల్ చేయాలని పేద విద్యార్థులను, నిరుద్యోగులను ఆదుకోవాలన్నారు. కార్యక్ర"మంలో నిరుద్యోగ ఉద్యోగులు లింగమయ్య, ప్రకాష్, సుజాత, రాజేష్, కల్పన, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




సేవ్ ఆర్డిటి నినాదాలు చేస్తున్న నిరుద్యోగులు, విద్యార్థులు

# ఎస్.వి. డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థికి విఆర్‌టియుఎస్‌ఎ కంపెనీలో గౌరవప్రదమైన ఎంపిక

అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త

విద్యార్థులకు విఆర్‌టియుఎస్‌ఎ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో స్థానిక ఎస్.వి.డిగ్రీ, పీజీ కళాశాల 2022-2025 బ్యాచ్‌కు సంబంధించిన బిఎస్సీ, ఎంఇసిఎస్ విద్యార్థి యస్.చైతన్య బాబుకి కెపిఒ అనలిస్ట్‌గా ఉద్యోగం లభించిందని కళాశాల వైస్‌చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఎన్నో విషయాలు నేర్చుకోవాలి, ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాలి. కానీ ఒక విషయాన్ని ఎప్పుడూ గుర్తుంచు కోవాలని "విజయం అనేది కిందపడక పోవడంలో కాదు పడిన ప్రతిసారి లేచి మళ్లీ ముందుకు సాగడంలో ఉందని సభా ముఖంగా విద్యార్థులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏవి.ప్రసాద్, ఎ.ఓ.ఎ.శ్రీనాథ్, ప్లేస్మెంట్ అధికారి ఎస్.సాయిరాం, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంపికైన అభ్యర్థికి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

# గ్లోబల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా గంటెం ప్రభాకర్ యాదవ్ ఎన్ని క

అనంతపురం, జులై 16, (ప్రభాతవార్త బ్యూరో)

గ్లోబల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండిగా ప్రభాకర్ యాదవ్‌కు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసిన కంపెనీ డైరెక్టర్లు పల్లె రఘునాథ్ రెడ్డి, సోమ గుట్ట విష్ణువర్ధన్ రెడ్డి, గంటెం ప్రభాకర్, సోముల వెంకట ప్రసాద్ రెడ్డి ,యంగారెడ్డి అరుణ సంబంధిత కంపెనీ ఒక ప్రకటనలో తెలియజేసింది. గ్లోబల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ 6 మంది డైరెక్టర్లు కలిసి ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ గా గణితం ప్రభాకర్ యాదవ్‌ను నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేయడమైనది. ఇప్పటినుంచి లోపల హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి సంబంధించిన 250 ఎకరాల భూమికి సంబంధించిన లావాదేవీలు భూ సమస్యలు కోర్టు కేసులు, కంపెనీ వ్యవహారాలు ఉత్తర ప్రత్యుత్తరాలు క్రయ విక్రయాలకు సంబంధించిన అన్ని విషయాలను మిగతా డైరెక్టర్ల అనుమతి మేరకు వీటికి ఆమోదం తీసుకొనే పూర్తి బాధ్యతలు గంటెం ప్రభాకర్ యాదవ్ తీసుకునే విధంగా వీలు కల్పిస్తూ గ్లోబల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఇకపై ఈ కంపెనీకి సంబంధించిన భూ వ్యవహారాలను ఇతర విషయాలను ఈ మిగతా 6 మంది డైరెక్టర్ల తరపున గంటెం ప్రభాకర్ యాదవ్ చూసుకుంటారని గ్లోబల్ ఆర్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

# ఎమ్మెల్యే కుటుంబంపై అసత్య ప్రచారాలు మానుకోండి

## - తీవ్రంగా హెచ్చరించిన తెలుగు తమ్ముళ్లు

శింగనమల, జులై 16 ప్రభాతవార్త

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వారి కుటుంబంపై కొన్ని ఛానెళ్లు, సోషల్ మీడియా ద్వారా కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని శింగనమల మండల తెలుగు తమ్ముళ్లు తీవ్రంగా హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అధికార పర్యటనలు, అసెంబ్లీ సమావేశాలు సమయాలలో ఉన్నప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు తన వద్దకు వచ్చే కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు చెప్పున సమస్యలను పరిష్కరిస్తున్న టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతిని షాడో ఎమ్మెల్యే అనడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరోసారి ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. కొందరు టిడిపిలో ఉంటూ వైసిపికి అనుకూలంగా ప్రవర్తించడాన్ని తాము గమనిస్తున్నామని, సరైన సమయంలో తగిన సమాధానం చెబుతామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నిరంతరం నాయకులకు, కార్యకర్తలకు అందు బాటు లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నియోజకవర్గ అభి .వృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ, శింగనమల ఆయకట్టు సం ఘం అధ్యక్షులు బోయ సత్య నారాయణ, మాజీ మార్కె ట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, అనిల్‌కుమార్, చిన్న జలాలపురం సుధాకర్, కాయల రమణ యాదవ్, నిదనవాడ పెద్దన్న, మాసుల్ ప్రకాష్, ఎరిస్వామి, కాయల సురేష్, నరేష్, డీలర్ మాబు తదిత"రులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న టిడిపి నాయకులు

# అమరజీవి శృతి వనం ఏర్పాటు హర్షనీయం

అనంతపురం వైద్యం జులై 16 ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం విగ్రహ ఏర్పాటు కోసం ప్రభుత్వం ఆరు ఎకరాల 80 సీట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి ముడియంరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల వాగ్దానం మేరకు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి సమీపంలో శాఖమూరి మండల పరిధిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల ఎత్తు గల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం స్థాపించేతున్నారని ఇంతటి బృహత్ర కార్యక్రమానికి భూమి కేటాయించడం చాలా సంతోషం కరం అన్నారు.

# నల్లమాడ సహకార సంఘం అధ్యక్షునిగా రమణారెడ్డి

నల్లమాడ జులై 16 ప్రభాతవార్త,

నల్లమాడ ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా మండలంలోని చెంద్రాయినిపల్లికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు రమణారెడ్డి నియమితు లయ్యారు. త్వరలోనే ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గతంలో రమణారెడ్డి పాత బత్తులపల్లి సర్పంచుగా ఐదు సంవత్సరాలపాటు సేవలం దించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తిం చి నల్లమాడ సహకార సంఘం అధ్యక్షునిగా అధిష్టానం ఎంపిక చేసింది. సహకార సంఘం అధ్యక్షునిగా తనను ఎంపిక చేసిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మంత్రి నారా లోకేష్, ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నల్లమాడ సొసైటీ అధ్యక్షునిగా రమణారెడ్డి ఎంపికపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కన్వీనర్ మహిళా శంకర, దోన్నికోట కేశవరెడ్డి, మైలే రామచంద్ర, సలాం ఖాన్, ఉత్తం రెడ్డి, రాజారెడ్డి, జడ్పిటిసి అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి, బాబావాలి, అబ్బాస్ ఖాన్, నరసింహారెడ్డి, గెన్ రెడ్డి, రమణాలు అభినందనలు తెలిపారు.



సహకార సంఘం అధ్యక్షుడు రమణారెడ్డి


## నోటిఫికేషన్ ప్రకటన

కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము, శ్రీ ఉండబండ వీరభద్రస్వామి దేవస్థానము పాల్తూరు గ్రామము, విడపనకల్ మండలం, అనంతపురము జిల్లా.

పై దేవస్థానము నందు 2025 సంవత్సరము దేవస్థానము జరుగు బ్రహ్మోత్సవాలు 26-07-2025 నుండి 31-07-2025వ తేదీ వరకు మరియు శ్రావణమాస బ్రహ్మోత్సవముల సందర్భముగా ఈ క్రింద తెలిపిన పనులకుగాను కొటేషన్లు ఆహ్వానించడమైనది.

(1) దేవస్థానము సత్రములు, కాంపౌండు వాల్, రూములు మొదలగు వాటికి సున్నము పూతలు వేయుటకు సున్నము తదితర వాటిని సప్లయ్ చేయుటకు (2) సున్నము పూతలు వేయుటకు కూలీలు (3) పెయింటింగ్స్ విమాన గోపురములు, సాలాహారము తదితర వాటికి పెయింటింగ్స్ సప్లయ్ చేయుటకుగాను (4) పెయింటింగ్స్ వేయుటకు కూలీలు (5) దేవాలయ ఆలయ ఆవరణములో ఉన్న వసతి గదులకు డిస్టంబరు మరియు ఎమల్షన్ పెయింట్స్ వేయుటకు మరియు లేబరు కూలీలకు (6) దేవాలయ పరిసర ప్రాంతాలు మరియు ఉత్సవము తిరుగు రస్తా ఎదురుగా ఉన్న బసవన్న గుడి వరకు జెసిబితో క్లీనింగ్ చేయుట (7) శ్రావణమాసంలో దేవాలయము నందు పని చేయుటకు లేబరు కూలీలు (8) దేవస్థానము బ్రహ్మోత్సవముల యందు ఫ్లవర్ డెకరేషన్ (9) దేవస్థానము బ్రహ్మోత్సవముల యందు ఎలక్ట్రికల్ డెకరేషన్ (10) దేవస్థానము బ్రహ్మోత్సవముల యందు 2 రోజుల పాటు తాత్కాలిక సిసి కెమెరాలు ఏర్పాటు చేయుట తదితర పనులకు ఆసక్తి గల వారు తమ కొటేషన్లను ఈ ప్రకటన వెలువబడిన 21.07.2025 తేది లోపల పంపవలసినదిగా కోరడమైనది.

కె.విజయ్‌కుమార్, కార్యనిర్వహణాధికారి
శ్రీ ఉండబండ వీరభద్రస్వామి దేవస్థానము, పాల్తూరు గ్రామము.



## NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**SHORT TERM NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Groundnut Certified Seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from website https://indiaseeds.enivida.com from 17.07.2025, 16.00 hrs. The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected.
Last Date for submission of online tender is 25.07.2025 till 14.00 hrs and the date of opening technical bid is 25.07.2025 at 14.30 hrs.
If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg /NSC-HYD/2025-26/
Date: 16.07.2025

Regional Manager
National Seeds Corporation
Secunderabad


# విశాఖలో జరిగే అంతర్ జిల్లా ఈత పోటీలకు క్రీడాకారుల ఎంపిక

అనంతపురం, జులై 16 ప్రభాతవార్త బ్యూరో

ఈ నెల 19, 20వ తేదీలలో విశాఖపట్నంలో జరిగే పదవ అం తర్ జిల్లా ఛాంపియన్ షిప్ ఈత పోటీలకు క్రీడాకారుల ఎంపిక చేసినట్లు అనంత పురం జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కామని రవి శేఖర్‌రెడ్డి, కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యక్షులు వెంకటరెడ్డిలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు గ్రూప్-1 కింద బి.పురనందీ శ్వర రాజులు, పి.అకుల్ సాయి, ఎస్. కార్తికే యలను ఎంపిక చేశామన్నారు. గ్రూప్-2 కింద ఎం.ఎస్.ఎస్. జస్విన్ నాయుడు, బి.అభిషేక్, వి.చిరుదీప్‌లను ఎంపిక చేశామన్నారు. అదే విధంగా గ్రూప్-3 విభాగంలో బి.ప్రశా ంతి, బి.జషన్, గీతలను అంతర్ జిల్లా ఛాంపి యన్ షిప్ ఈత పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.



అంతర్ జిల్లా ఛాంపియన్ షిప్ ఈత పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

# డిగ్రీ రెండో సెమిస్టర్ ఫలితాలు విడుదల

అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త

స్థానిక స్వయం ప్రతిపత్తి కలిగిన కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గత మే నెలలో నిర్వహించిన రెండవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను ప్రిన్సిపాల్ డాక్టర్ కేసి సత్యలత పరీక్షల విభాగాధిపతి డాక్టర్ హెచ్.శివశంకర్ చేతుల మీదుగా విడుదల చేశారు. 623 మంది పరీక్షలు రాయిగా అందులో 447 మంది ఉత్తీర్ణత (71.75 శాతం) చెందినట్లు తెలిపారు. అదే విధంగా బిఏ (ఆనర్స్)లో 85 మందికి 61 మంది, బీకాం (ఆనర్స్)లో 221 మందికి 160, బీఎస్సీ (ఆనర్స్)లో 228 మందికి 214 మంది, బీబీఏలో 29 మందికి 12 మంది ఉత్తీర్ణులైనట్లు తెలియజేశారు. పరీక్షా ఫలితాలను కళాశాల ఎగ్జామినేషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. రీవాల్యుయేషన్, పర్సనల్ వెరిఫికేషన్ సంబంధించి ఈనెల 21వ తేదీ నుండి దరఖాస్తు చేసుకోవచ్చు నన్నారు. రీవాల్యూషన్ ఒక్కో పేపర్‌కు 300 చెల్లించాల్సి ఉంటుంది. పర్సనల్ వెరిఫికేషన్‌కు 600 రూపాయలు చెల్లిం చాల్సి ఉంటుందని పరీక్షల విభాగాధిపతి డాక్టర్ హెచ్.శివశంకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప పరీక్ష విభాగాధిపతి డాక్టర్ రమణా నాయుడు, రైస్ ప్రిన్సిపాల్ లక్ష్మిరంగయ్య, రామలింగారెడ్డి, నాగభూషణం, సింధు, రామకృష్ణ, రామాంజనేయులు, రేణుకా దేవి, ఆదినారాయణ, పర్వీన్,అనురాధ రమాదేవి, లక్ష్మి, యుడిసి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా జలకలతో రాయలసీమకు ఊపిరి

అనంతపురం కల్చరల్, జులై 16 ప్రభాతవార్త

వేలాది ఎకరాలకు నీరందేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యలతో రాయలసీమకు ఊపిరి పోసినట్లయిందని టీడీపీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న తెలిపారు. నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాయలసీమ రైతుల చిరకాల స్వప్నంగా ఉన్న హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల కేటాయించిన నిధులతో ఏడాదిలోనే కాలువలను వెడల్పు చేసి రాయలసీమ కరువు జిల్లాకు నీటిని అందించే విధంగా చర్యలు తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు భారీగా నిధులు కేటాయించి కాలువ వెడల్పు ద్వారా 40 టీఎంసీలతో అన్నదాతకు నీటిని అందజేయడం ఇది ఒక విజన్‌తో కూడిన నిర్ణయం అన్నా రు. గత ప్రభుత్వ హయా ంలో పూర్తిగా నిర్లక్ష్యం పాలైన హంద్రీ నీవా ప్రాజెక్ట్ మళ్లీ నడక మొదలెట్టడం కూ టమి ప్రభుత్వం విజయం అన్నారు.

# ఐటిఐలో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తు గడువు పొడిగింపు

అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (బాలుర) ఐటిఐ అనంతపురంలో మిగిలిన సీట్లకు రెండవ విడత అడ్మిషన్లకు గడువు పొడిగిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాయపరెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 20న 11:55పిఎంలోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసిన తర్వాత తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు 22న మధ్యాహ్నం 1:00లోపు వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. అలా వెరిఫికేసన్ చేయించుకొన్న దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్లకు అర్హత పొందుతాయని, కౌన్సిలింగ్ 23 నుంచి 25 వరకు జరుగునన్నారు. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో అప్లై చేసుకోవాలని సూచించారు.

# పరిశ్రమలు ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పిస్తాం

## - పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే టిడిపి లక్ష్యం - సుపరిపాలనలో తొలి అడుగులో జిల్లా ఇన్‌చార్జ్, రెవిన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్

చిలమత్తూరు, జూలై 16 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నర కాలంలో టిడిపి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందచేస్తున్నామని జిల్లా ఇన్‌చార్జ్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చిలమత్తూరు మండలం కోడూరు పంచాయతీ నల్లరాలపల్లి గ్రామంలో బుధవారం ఆయన ఎంపి బికె పార్థసారధితో కలిసి పర్యటించారు. ముందుగా మంత్రికి టిడిపి నాయకులు శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. అనంతరం ఇంటింటికి తిరుగు తూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ కుటుంబానికి అందిన సంక్షేమ పథకాల గురించి ప్రజలతో మమేకమై అడిగి తెలుసుకున్నారు. ఏరోస్ హబ్ చిలమత్తూరు మండలంలోని టేకులోడు గ్రామంలో ఏర్పాటు చేయడానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, హిందూ పురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అహర్నిశలు శ్రమిస్తు న్నట్లు వివరించారు. పరిశ్రమలు ఏర్పడితే నిరుద్యోగ సమస్య తీరుతుం దన్నారు. పరిశ్రమ ఏర్పడితే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. పాఠశాలకు వెళ్లే సమయంలో జాతీయ రహదారిని దాటాల్సి వుంటుందని దీంతో విద్యార్థులు పలు ఇబ్బ ందులను ఎదుర్కొంటున్నారని నల్లరాలపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు. రోడ్డుకు కొన్ని ఇల్లు అడ్డంగా కట్టారని



ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న మంత్రి, ఎంపిలు



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి

వాటిని కూడా తొలగించాలని మంత్రిని గ్రామస్తులు కోరారు. వివిధ సమస్యల పైన గ్రామస్తులు మంత్రికి విన్నవించారు. సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపి బికె పార్థసారధి, శ్రీదేవి, బేకరి గంగాధర్, సర్పంచు మురళి, నియోజకవర్గం కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు సురేంద్ర, వీరయ్య, మున్సిపల్ చైర్మన్ డి.రమేష్, దేవనహళ్లి ఆనంద్, కురువ పరిమళ, చెన్నమ్మ, మండల కన్వీనర్ ఎగువే ఒటి శ్రీనివాసులు, మండల కోఆర్డినేటర్ రంగారెడ్డి, మండల తెదేపా నాయ కులు నాగరాజుయాదవ్, లక్ష్మీనారాయణయాదవ్, బాలాజీ, లక్ష్మీనరసప్ప, అశ్వత్థప్ప, నందీశప్ప, గౌరీశంకర్, విశ్వనాథరెడ్డి, రాజేష్‌రెడ్డి, శ్రీనివాసులు, సోము, చంద్ర, మంజునాథ్, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీ సాయంతో వ్యవసాయం సులభతరం

## - వ్యవసాయంలో డ్రోన్ వ్యవస్థను తీసుకొచ్చింది సీఎం చంద్రబాబే - రైతులకు, సబ్సిడీపై డ్రోన్‌ను అందజేసిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత - ప్రభుత్వం అందించే వాటిని సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే సునీత

చెన్నేకొత్తపల్లి, జులై 16 ప్రభాతవార్త

టెక్నాలజీ సాయంతోని వ్యవసాయం చేయుటకు సులభతరమని ,వ్యవసా యంలో డ్రోన్ వ్యవస్థను తీసుకొచ్చింది.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు, బుధవారం మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర రైతు మిత్ర సంఘం వారికి డ్రోన్ ను అందజేశారు. వ్యవసాయశాఖ ద్వారా ఐదు మంది రైతులకు, కలిపి సబ్సిడీపైఒక డ్రోన్ ను అందించారు, డ్రోన్ ద్వారా పొలాల కు మందులను పిచికారి చేసే విధానాన్ని స్వయంగా ఎమ్మెల్యే తెలుసుకున్నారు. దీనిపై రైతులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని, అధికారులకు సూచిం చారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామ ంలో నిర్మించిన గోకులం షెడ్డును కూడా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్ర మాలు చేపట్టారని.. అందులో భాగంగా డ్రోన్ ను తీసుకొచ్చా రన్నారు. కూలీల ఖర్చును, సమయాన్ని, మందుల వేస్టేజిని తగ్గించేందుకు ఈడ్రోన్ ఎంత గానో ఉపయోగపడుతుందన్నారు. 10లక్షలు విలువ చేసే ఈ పరికరాన్ని ఐదు మంది రైతులకు కలిపి అందిస్తున్నట్టు చెప్పారు. ఇందులో ప్రభుత్వ సబ్సిడీనే 8లక్షలు ఉం టుం దని.. మిగిలిన 2లక్షలు బ్యాంక్ లోన్ ఉంటుం దన్నారు. ఇది కేవలం ఐదు మంది రైతులకే కాకుండా మిగిలిన రైతులకు ఉపయోగపడేలా చూడాలన్నారు. పదేళ్ల క్రితం అమెరికాలో టెక్నా లజీ సాయంతో వ్యవసా యాన్ని చూశానని.. ఇప్పుడు ఏపీలో కూడా ఇలాంటి విధానాన్ని ముఖ్య మంత్రి తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మరమ్మత్తులకు గురైన త్రాగునీటి ప్లాంట్‌కు రిపేరి చేయించి తిరిగి ప్రారంభించారు, ఈ కార్యక్ర మంలో, మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, హిందూపురం పార్లమె ంట్ ఉపా ధ్యక్షులు దండు ఓబులేసు, నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సునీతకు, రైతులకు డ్రోన్ వాడకం గురించి వివరిస్తున్న అధికారులు



నిర్మించిన షెడ్డును చూపుతున్న ఎమ్మెల్యే పరిటాల సున్నీత

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే సురేంద్రబాబు

## - ఉత్సాహంగా సాగుతున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం - గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే - ఎమ్మెల్యే సురేంద్రబాబుకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

కంబదూరు, జూలై 16, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. కంబదూరు మండల పరిధిలోని రాంపురం, నూతిమడుగు గ్రామాలలో బుధ వారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు. అంతక మునుపు టిడిపి నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన నాయకులతో కలిసి గ్రామాలలోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వ నూతనంగా అమలు చేసిన తల్లికి వందనం పథకం అందిం దా లేదా అని విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గూర్చి ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సురేం ద్రబాబు మాట్లాడుతూ రాయలసీమలోని నీటి ప్రాజెక్టుల పై ప్రత్యేక చొరవ తీసుకొని హంద్రీనీవా కాలువ పనుల కోసం రూ.3500 కోట్లు మంజూరు చేయించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుం దన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటా మన్నారు. రాంపురంలో గ్రామస్తుల వినతి మేరకు మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధి కోసం తాత్కాలికంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతేకాకుండా నూతిమడుగు గ్రామంలో పెరాలసిస్ వ్యాధితో బాధపడు తున్న వడ్డే రామాంజనేయులను పలకరించి మందుల ఖర్చుల కోసం ఎమ్మెల్యే సురేంద్ర బాబు రూ .10 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. సుపరి పాలన తొలి అడుగు, ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు పలు ప్రజా సమస్యలను తెలుసుకోవడం తోపా టు, వృద్ధులను, యువకులను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతు న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పరిశీలకులు నాగేశ్వర్ యాద వ్, టిడిపి మండల నాయకులు , కార్యకర్తలు అభిమానులు, ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



వృద్ధులను పలకరిస్తున్న ఎమ్మెల్యే సురేంద్ర బాబు

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## - ఎన్నికల హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు - అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాం - సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్

లేపాక్షి, జూలై 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర రెవిన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. హిందూపురం నియోజక వర్గం పర్యటనలో భాగంగా లేపాక్షి మండలం బిసలమానేపల్లి గ్రామంలో బుధవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రెవిన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్, హిందూపురం ఎంపి బికె పార్థసారధి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసలమానేపల్లి బిసి కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మం నిర్వహిం చారు. మంత్రి, ఎంపి ఇంటింటికి తిరిగి కరపత్రాల ను అందచేశారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ప్రశ్నించారు. అనంతరం మల్లేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో రచ్చబండ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం ఎంపి పార్థసారథి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్ని కల హామీలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు అన్నింటినీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్నారన్నారు. ఇప్పటికే తల్లికి వందనం, ఇచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేయడం జరిగింద న్నారు. వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అదోగతి పాలైం దన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఏ హామీలు కూడా వంద శాతం అమలు చేయలేదన్నారు. అరకొరగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారన్నారు. ఆ కారణంతోనే ప్రజలు తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపారని పేర్కొన్నారు. అనంతరం రెవిన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోం దన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20 లక్షల మందికి ఉద్యోగ అవకా శాలు కల్పిస్తామని రాష్ట్రం లో కోట్లాది రూపా యలు పెట్టుబడి పెట్టేందుకు పలు సంస్థలు రాష్ట్రానికి రావడం జరిగిం దన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు కియా కార్ల పరిశ్రమ పెనుకొండకు రావడం జరిగిందన్నారు. కియా కర్మాగారాలతో పాటు అనుబంధ కర్మాగారాల్లో దాదాపు లక్ష మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్య మంత్రి నారా చంద్రబా బునాయుడుకు దక్కిందన్నారు. ఇంటిలో ఎంత మంది విద్యార్థులు వుంటే అందరికి తల్లికి వందనం పథకాన్ని సంపూర్ణంగా అమలు చేసిన ఘనత దేశంలో చంద్రబాబునాయుడుకు దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ, నియోజ కవర్గం నాయకులు నాగరాజు, జెవి అనిల్‌కుమార్, బేవనహళ్లి ఆనంద్, ఆర్ఎంఎస్ షఫీఉల్లా, మంగేష్, పరిమళ, శ్రీదేవి, స్థానిక నాయకులు మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, సీనియర్ నాయకులు మారుతిప్రసాద్, సూర్యప్రకాష్, రామాంజనమ్మ, సిరివారం క్రిష్టప్ప, మాలక్క, అరుణ, వెంకటలక్ష్మి, గోవిందు, డిష్ మంజు, బసవరాజు, లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపి బికె పార్థసారధి



సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకుంటున్న మంత్రి, ఎంపి

# ములకనూరు ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాలుకు రూ. 10 లక్షలు మంజూరు

## ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవతో ఎంపీ నిధులు మంజూరు

కళ్యాణదుర్గం, జూలై 16 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కంబదూరు మండలం ములకనూరు ఎస్సీ కాలనీలో పునాదులతో ఆగిపోయిన కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి గ్రామ ప్రజలు తీసుకు వచ్చారు. స్పందించిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఫోన్ చేసి, ములకనూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో ప్రజల మధ్యన ఉన్నానని, ఆగిపోయిన కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఫోన్లోనే పది లక్షల రూపాయలను మంజూరు చేస్తానని, ఆ మేరకు ప్రజలకు హామీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఫోన్లో నే ములకనూరు గ్రామస్తులతో మాట్లాడించి నమ్మకాన్ని పెంచారు. ఎమ్మె ల్యే సురేంద్ర బాబు చొరవ తీసుకొని కమ్యూనిటీ హాల్ భవనానికి నిధులు మంజూరు చేయించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



కమ్యూనిటీ హాల్ మంజూరు కోసం ఎంపీతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# సౌరశక్తి ఉత్పాదనలో మహిళలు కీలకం కావాలి

## మోడల్ గ్రామానికి రూ. కోటి రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్ సూర్య ఘర్ యోజన పై భారీ సదస్సు

హిందూపురం జులై 16 ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీ సబ్సిడీతో అమలు చేస్తున్న సూర్యగ్రహ యోజన పథకంపై మహిళల్లో పూర్తి అవగాహన రావాలని సౌరశక్తి ఉత్పాద నలో మీరే కీలకము కావాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్ర సాద్ జిల్లా కలెక్టర్ చేతన్ పిలుపునిచ్చారు. విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెంట్ ఇంజనీర్ సంపత్ కుమార్ హిందూపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూపతి ఆధ్వర్యంలో బుధ వారం సాయంకాలం స్థానిక జేబీఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన అవగాహన సదస్సుకు మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సౌరశక్తిలో మహిళలే కీలక పాత్ర పోషించాలని, కాలుష్య రహిత మోడెల్ గ్రామాల దిశగా అడు గులు వేయడానికి మహిళలు ముంద డుగు వేయాలని జిల్లా కలెక్టర్ చేతన్ కోరారు. మంత్రి మాట్లాడుతూ ఒక కోటి ఇళ్ల మీద రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు తీసుకుం టున్నామన్నారు. ఏ గ్రామంలో అయితే వేగంగా అన్ని ఇళ్ళమీద రూఫ్ టాప్ సోలార్ ను ఏర్పాటు చేసుకుంటే ఆ గ్రామానికి ఒక కోటి రూపాయల ఫం డ్‌ను అందిస్తామన్నారు. దీంతో ఆ గ్రామాన్ని అన్ని విధాలా సమగ్రాభివృద్ధి చేసి ఒక మోడెల్ గ్రామంగా తీర్చి దిద్దుతామన్నారు. ఈ రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటుతో ఆ గ్రామం కాలుష్య రహిత గ్రామంగా తీర్చిదిద్దవచ్చునన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు ప్రభుత్వ సబ్సిడీ ఇస్తుందని, బ్యాంకులు రుణ సౌకర్యాన్ని అందిస్తాయని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బాగుపడితే ఆ కుటుంబంతో పాటు ఆ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే అన్నా క్యాంటీన్లను ప్రారంభించి పేదలకు 5 రూపాయలకే భోజనం అందిస్తున్నామన్నారు. అర్హులైన వారందరికీ 4 వేల రూపాయల చొప్పున పెన్షన్ల ను అందిస్తున్నామని చెప్పారు. చెప్పిన మాట ప్రకారం తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని, వచ్చే ఆగస్ట 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌక ర్యాన్ని కల్పిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నారని చెప్పడానికి ఈ ప్రాంతం లో ఏర్పాటు అయిన పరిశ్రమలే నిదర్శనం అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల మీద రూఫ్ టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. సోలార్ ఏర్పాటు వల్ల విద్యుత్తు బిల్లు తగ్గు తుందని తెలిపారు. 3 కిలోవాట్ల సోలార్‌ను ఏర్పాటు చేసుకుంటే రూ. 2.10 లక్షలు అవుతుందని, ఇందులో పొదుపు సంఘాల్లో ఉన్న మీకు రూ .1.12 లక్షలు బ్యాంకు రుణాన్ని అందిస్తుందని, సబ్సిడీ రూ.70 వేలు వస్తుందన్నారు. లబ్దిదారుని వాటా కేవలం రూ.20వేలు మాత్రమే అన్నారు. మీ ఇంటి వాడు కకు పోగా మిగిలిన సౌర విద్యుత్తును ప్రభుత్వానికి అమ్ముకోవచ్చునన్నారు. రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి ..విద్యుత్తు బిల్లు తగ్గించుకోండి అనే బ్రోచర్ ను వారు విడుదల చేశారు. ఇప్పటికే తమ ఇళ్ల మీద రూఫ్ టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసుకున్న వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యదర్శిలు డాక్టర్ సురేంద్ర, శ్రీని వాసరావు, వీరయ్య, బాలాజీ, మున్సిపల్ చైర్మన్ రమేష్, పెనుకొండ ఆర్డీవో ఆనంద్ కుమార్, మున్సిపల్ కమీషనర్ మల్లిఖార్జున, డిఆర్డీఏ పీడి నర్సయ్య, డీపీవో సమత, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న మంత్రి సత్య ప్రసాద్



వివరిస్తున్న ఎస్.ఇ.సంపత్, ఇఇ భూపతి

# పరిటాల నివాసం వద్దకు సుపరిపాలనలో తొలి అడుగు

## - పరిటాల సునీత, శ్రీరామ్ అభిప్రాయాలు తెలుసుకున్న టీడీపీ నేతలు - ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించిన పాంప్లెట్ అందజేత

రామగిరి, జులై 16 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం పరిటాల నివాసం వద్దకు చేరింది. రామగిరి మండలం వెంకటాపురంలోని ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంటి వద్దకు టీడీపీ నాయకులు వెళ్లారు. ఇంటి పరిధిలోని బూత్ కన్వీనర్ ఇతర సభ్యులు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. వారితో ఎన్‌రోల్‌మెంట్ చేయించారు. పరిటాల కుటుంబంలో ఎవరికీ ప్రభుత్వ పథకాలు అందనప్పటికీ.. ప్రభుత్వ పనితీరు గురించి సమాచారం తీసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పాంప్లెట్ పేపర్‌ను అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం సుపరిపాలన అం దజేస్తోందని ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ తెలిపారు. తాము కూడా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నామని, మా ఇంట్లో అందరూ ప్రభుత్వ పని తీరు అద్భుతంగా ఉందని తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఇంకా నాలుగేళ్లలో పలు కార్యక్రమాలు ప్రభుత్వం చేయాల్సి న అవసరం ఉందన్న అభిప్రాయాన్ని తెలియజేశారు.



ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లకు పాంప్లెట్లను అందజేస్తున్న టిడిపి నాయకులు

# మన్నీల ఫైరింగ్ రేంజ్ ప్రాక్టీసులో స్వయంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ పి.జగదీష్

## - ప్రతి ఒక్క బుల్లెట్ లక్ష్యాన్ని ఛేదించేలా తర్ఫీదు పొందాలని సూచనలు

అనంతపురం రూరల్,జులై 16 ప్రభాతవార్త

అత్యవసర సమయాల్లో ప్రజల మాన, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని వెల్లడి,ఇటుకలపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని మన్నీల శివార్లలో ఉన్న జిల్లా పోలీస్ ఫైరింగ్ రేంజ్ లో పోలీస్ అధికారులకు నిర్వహించిన ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ పాల్గొని ఫైరింగ్ ప్రక్రియ గూర్చి అధికారులకు పలు సూచనలు చేశారు. ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేసే అధికారులలో ఉత్సా హాన్ని, మనోధైర్యాన్ని నింపారు. ఈ ఫైరింగ్ లో ప్రతి అధికారి పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫైరింగ్ రేంజ్ నందు క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహి స్తుందని, కావున ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ జాగ్రత్తగా, ఏకాగ్రతతో చెయ్యా లన్నారు. ప్రతి ఒక్క బుల్లెట్ టార్గెట్ బుల్స్ పడే విధంగా తర్ఫీదు పొందా లన్నారు. కొత్తగా వచ్చిన ఆయుధాల గురించి పూర్తి స్థాయిలో అవగాహన పెంచు కొని అత్యవసర సమయాలలో ప్రజల మాన, ధన, ప్రాణాలు మరియు ప్రభుత్వ ఆస్తుల రక్షణకై ఎల్ల వేళలా సంసి ద్ధులై ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్ష ణలో పోలీసుల సేవలు చాలా కీలకమని, అదేవి ధంగా అందు బాటులో ఉన్న సాంకే తిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చు కొని జిల్లా పోలీ సు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వే యాలని కోరారు ఈకార్య క్రమంలో తాడిపత్రి ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా మరిరు జిల్లా లోని అందరు డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైలు పాల్గొన్నారు.



ఫైరింగ్ రేంజ్ ప్రాక్టీస్ లో పాల్గొన్న ఎస్.పి.

# పల్లెబాట పట్టిన అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్

**మొదటిపేజీ తరువాయి...** ఈ యాప్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఎవ్వరైనా మహిళ ల పట్ల అసభ్యకరంగా వ్యవహరించినా, వెంటపడి వేధించినా, నేరాలకు పాల్పడినా చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాలు బారిన పడకుండా ఉండడానికి పాటించవలసిన రోడ్డు భద్రత నియమాల గురించి... హెల్మెట్, సీట్ బెల్ట్ లు ధరించడం వలన కలిగే ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణ, గంజాయి అక్రమ రవాణా విక్రయాలు, వినియోగం, అక్రమ మద్యం, నాటు సారాల జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోకండి. వీటి కట్టడి కోసం చట్టం గట్టిగా పని చేస్తుందని ప్రజలకు సూచించారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్ట విరుద్ధం. మద్యం మత్తులో వారు ఏదైనా నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుంది కనుక శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని నేరాలను కట్టడి చేసే ఉద్దేశంతో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) డయల్ 100, 112 నంబర్లకు కాల్ చేసి అందించాలని... సమాచారం పంపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, సి.ఐ వంశీకృష్ణ, ఎస్సై రాంభూపాల్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రోత్సాహక అవార్డులు అందించిన ఎస్పీ

అనంతపురం రూరల్, జులై 16 ప్రభాతవార్త:

కీలక కేసులు త్వరితగతిన ఛేదించడం, నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తి చేయడం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన రూరల్ సి ఐ శేఖర్ కు, ఎస్సై రాం బాబుకు, కానిస్టేబుల్ దేవేందర్‌ను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ జగదీష్.ఈ సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలువి.శ్రీనివాసరావు, రవిబాబు, ఏ.శ్రీని వాస్, మహబూబ్ బాషా, నీలకంఠేశ్వర్ రెడ్డి మరియు జిల్లాలోని సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకుంటున్న సిఐ,ఎస్ఐ, కానిస్టేబుల్

# అనంతపురం జిల్లా పోలీస్ అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశం - జిల్లా ఎస్పీ పి.జగదీష్

**మొదటిపేజీ తరువాయి...** సూచనలు, మెళకువలపై అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. గంజాయి, మట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని, ఫ్యాక్షన్ ప్రభా విత, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, బాల్య వివా హాలు, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, తదితర అంశాలపై అవగాహ కార్యక్ర మాలు చేపట్టి ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో వున్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓకు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో ఎస్పి సమీక్ష నిర్వహించారు.

**ప్రతిభకు ప్రోత్సాహం :** కీలక కేసులు త్వరితగతిన ఛేదించడం, నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తి చేయడం, పెండింగులో వు న్న కేసులను తగ్గిం చడం, తదితర విధు ల్లో ప్రతిభ కన బరిచిన పోలీసు అధికా రులు, సిబ్బందిని అభినం దించి ప్రశం సా పత్రాలను జిల్లా ఎస్పి అం దచేశారు. ఈ సమావేశంలో తాడి పత్రి ఏఎస్పి రోహిత్ కు మార్‌చౌదరి, ఏఆర్ అదనపు ఎస్పి ఇలియాస్ బాషా, డిఎస్పిలు వి.శ్రీనివాసరావు, రవిబాబు, ఏ.శ్రీనివాస్, మహ బూబ్ బాషా, నీలకంఠేశ్వ ర్‌రెడ్డి, జిల్లాలోని సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



ప్రతిభ చూపిన అధికారికి ప్రశంసాపత్రాన్ని అందచేస్తున్న ఎస్పి

# అకాడమిక్ క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, జులై 16 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సాధారణ పరీక్షల మండలి ఆధ్వర్యంలో రూపొందించిన 2025-26 విద్యా సంవత్సరం అకాడమిక్ క్యాలెండర్‌ను బుధవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతన విద్యా సంవత్సరంలో పాఠశాల మొత్తం పని దినములు 223 అని, కనీస పని దినములు 220కి తగ్గరాదన్నారు. అదేవిధంగా సంబంధిత పరివేక్షణ అధికారి ముందస్తు అనుమతితో ఐచ్చిక సెలవులు 5, స్వయం నిర్ణయక సెలవులు 3 వాడుకోవ చ్చునన్నారు. అలాగే ప్రతినెల నిర్దేశిత తేదీలలో పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం, ఉపాధ్యాయుల సమా వేశం నిర్వహించాలని హెచ్ఎంలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఏడి మునీర్, డీసీఈబీ సెక్రెటరీ గంధమనేని శ్రీనివాసులు, ప్రధానో పాధ్యాయ సంగం జిల్లా అధ్యక్షులు జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఇఓ తదితరులు